నారద వర్తమాన సమాచారం

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి పి జి ఆర్ ఎస్ "మీ కోసం"లో ప్రజల నుంచి 136 అర్జీలు స్వీకరించాం .జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు

నరసరావుపేట

ప్రజా సమస్యల పరిష్కార వేది క 'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు . కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం , పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 136 అర్జీలను స్వీకరించారు .
జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ , డిఆర్ఓ , వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు
వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరి ష్కార వేదిక 'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు .
మండలాల్లో GSWS సర్వేలు , P4 సర్వేను పర్యవేక్షించాలి మరియు MSME సర్వే పురోగతిని కూడా పర్యవేక్షించాలి
తెలిపారు .

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి పి జి ఆర్ ఎస్ "మీ కోసం"లో ప్రజల నుంచి 136 అర్జీలు స్వీకరించాం .జిల్లా కలెక్టర్ పి .అరుణ్ బాబు | 1